# ప్రజాజ్యోతి' కథనానికి స్పందన..

## చిన్నారిని చితకబాదిన ప్రిన్సిపాల్ సస్పెండ్

గంభీరావుపేట, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): గంభీరావుపేట మండలం నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అన్నం పెట్టడం లేదని తెలిపిన చిన్నారిని తల్లిదండ్రుల ముందే చితకబాదిన ప్రిన్సిపాల్ నిర్మల నిర్వాకంపై ప్రజాజ్యోతి దినపత్రికలో ప్రచురణమైన కథనానికి ఉన్నత అధికారులు స్పందించారు. దీనిపై వాస్తవాలు తెలుసుకున్న గురుకులాల సెక్రటరీ సీతాలక్ష్మి నర్మాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నిర్మలను సోమవారం సస్పెండ్ చేశారు. ఆహారం సరిగా లేదని తల్లిదండ్రులకు చెప్పడంతోనే చిన్నారిని ప్రిన్సిపాల్ నిర్మల తల్లిదండ్రుల ముందే చితకబాదిన విషయం నిరూపణ కావడంతో, క్రమశిక్షణ చర్యల కింద ప్రిన్సిపల్ నిర్మలను సస్పెండ్ చేస్తూ గురుకులాల సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.

ప్రజాజ్యోతి

08 Apr 2024 - Page 1


సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో దారుణం

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం, ఏప్రిల్ 9, 2024 పేజీలు : 06



# నేతన్నల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి

- బీఆర్ఎస్, బీజేపీలు చేసిందేమిలేదు
- చేనేత కార్మికులతో రాజకీయ ఆటలాడుతున్న బిఆరెస్, బీజేపీ
- చేనేతల నుండి వస్త్రాల కొనుగోలుకు జీఓ తీసుకొచ్చాం
- చేనేత కార్మికులకు చేతి నిండా పని కల్పిస్తాం
- పెండింగ్ బకాయిలు విడుదల చేస్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల జిల్లా డిసిసి కార్యాలయంలో సోమవారం ఎమ్మెల్యే అది శ్రీనివాస్, సిరిసిల్ల కాంగ్రెస్ ఇంఛార్జి కేకే మహేందర్ రెడ్డితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ,కాంగ్రెస్ పార్టీ పక్షాన తెలుగు ప్రజలందరికీ క్రోది నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. సిరిసిల్ల కేంద్రంగా చేనేత కార్మికులతో బిఆరెస్, బీజేపీలు రాజకీయ ఆటలాడుతున్నాయని విమర్శించారు. గత 10 సంవత్సరాలుగా ఈ రెండు ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 4 నెలలు మాత్రమే అయిందన్నారు. ఈ క్రమంలో నేతన్నల పేరు మీద ఈ రెండు పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. స్వతంత్రం అనంతరం నేతన్నల ప్రయోజనం కోసం ఏమైనా చేసింది అంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు. బీజేపీ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ మీద 12 శాతం జీఎస్టీ వేసి, నేతన్నలను వేధించారన్నారు. జాతీయ చేనేత బోర్డును బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని, జాతీయ

మిగతా 2లో..

# సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయండి

- నాణ్యత ప్రమాణాలను పాటించండి
- కాప్రా పురుగు నివారణకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలి
- అధికారుల సూచనల మేరకు నడుచుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): నిర్దేశించిన లక్ష్యం మేరకు వానకాలం కస్టమ్ మిల్లింగ్ రైస్ ను మిల్లర్లు వెంటనే పూర్తి చేయాలని, ఈ మేరకు ఎఫ్సీఐ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఎఫ్సీఐ అధికారులు, రైస్ మిల్లర్లతో సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు సమస్యలను రైస్ మిల్లర్స్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై ఎఫ్సీఐ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశించిన లక్ష్యం మేరకు సీఎంఆర్ ను త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని, అధికారుల సూచనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ మేరకు రైస్ మిల్లుల్లో పనిచేసే సిబ్బందిని అప్రమత్తం

మిగతా 2లో..




# పేదల కష్టాలు తీర్చేందుకే ఎన్నికల బరిలో

- ఉచిత విద్య, వైద్యం అందించడమే లక్ష్యం
- పేరుకు మాత్రమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- అర్హులైన వారికే ప్రభుత్వ పథకాలు
- కరీంనగర్ ఎంపీ స్వతంత్ర అభ్యర్థి మానస

జమ్మికుంట,ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి): రైతుల సమస్యలు, విద్యార్థులకు మెరుగైన విద్య, నిరుపేదలకు వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం గా కరీంనగర్ పార్లమెంటు స్వతంత్ర ఎంపీ అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నానని పేరాల మానస అన్నారు. సోమవారం జమ్మికుంట పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల మిగతా 2లో..

# కాంగ్రెస్ సారధ్యంలోని అభివృద్ధి సాధ్యం



- ఎమ్మెల్యే సంజయ్ కి రైతుల గురించి ఏమాత్రం మాట్లాడే అర్హత లేదు..
- సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు

మల్లాపూర్ ఏప్రిల్ 8( ప్రజా జ్యోతి) : కాంగ్రెస్ పార్టీ సారధ్యంలోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణారావు అన్నారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కి మిగతా 2లో..

# ఘనంగా శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లు

## కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా

మల్యాల, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి) : తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలోని శ్రీ కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో ఏప్రిల్ 23వ తేదీ బుధవారం శ్రీ చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే ఉత్సవాలు ప్రతి సంవత్సరం నిర్వహించే విధంగా ఘనంగా,సంప్రదాయబద్ధంగా అన్ని ఏర్పాట్లతో నిర్వహించాలని సోమవారం రోజున ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ షేక్ మిగతా 2లో..



# నేతన్నల అభ్యున్నతికి కాంగ్రెస్ కృషి



మొదటిపేజీ తరువాయి..

టెక్స్ టైల్ బోర్డును, మహాత్మ గాంధీ గుణకర్ భీమా యోజనని రద్దు చేసిందని గుర్తు చేశారు. ఐసీఐసీఐ నాబార్డును, ఆరోగ్య భీమానీ రద్దు చేసిందని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎస్ఐడీపీ పథకం పరిశ్రమిక అభివృద్ధి ప్రమోషన్ల కింద వేల కోట్ల నిధులు తెచ్చారని, కాని అసమర్థ పార్లమెంట్ సభ్యుడు 10 నాడు దీక్ష చేస్తున్నాడు కదా తమిళనాడుకి ఎంత వచ్చాయని నిలదేశారు. దేశంలో ఈ పథకం కింద ఏ రాష్ట్రానికి ఎంత నిధులు వచ్చాయని విడుదల చేస్తామన్నారు. టెక్స్ టైల్ ఇండస్ట్రి ఉమ్మడి జిల్లాలో సిరిసిల్ల నంబర్ 1 అని, తెలంగాణ ప్రజల ఆకాంక్షల తరువాత ఏర్పడిన ప్రభుత్వం వారిని నిర్లక్ష్యం చేసిందన్నారు. వరంగల్ పవర్ లూమ్ కస్టర్ లు ఏర్పాటు చేస్తామన్నారని, అది సిరిసిల్లకి చీకటి దినం అన్నారు. సిరిసిల్లకి పవర్ లూమ్ కస్టర్ అడిగామని, అప్పుడు కనీసం నోరెత్తని పార్లమెంట్ సభ్యుడు ఏం ముఖం పెట్టుకొని 10 నాడు దీక్ష చేస్తున్నడన్నారు. కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేక పోయాడని, ఎస్ఐడీపీకింద 300 కోట్లు ఉంటే 25 శాతం ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడానికి సిద్దంగా ఉందన్నారు. మిగిలింది కేంద్ర ప్రభుత్వం నుండి తేవాలన్నారు. 550 కోట్ల బకాయిలు చేసింది ఎవరో గ్రహించాలన్నారు. బతుకమ్మ చీరలకి సంబంధించినవే 300 కోట్లు ఉన్నాయని, ఆ బకాయిలు ఎందుకు చెల్లించలేదన్నారు. అన్ని సహకార సంఘాలకు పని చేసే ప్రతి ఒక్కరికీ పని ఇవ్వాలని ఉద్దేశ్యం కాంగ్రెస్ కు ఉందన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉన్న ప్రభుత్వం పని లేదన్న మాట వినబడకుండా పని కల్పిస్తున్నామని తెలిపారు.జీఓ నంబర్ 1 ద్వారా రాష్ట్రంలో అన్ని చేనేతల నుండి వస్త్రాల కొనుగోలు చేయడానికి జీఓ తీసుకొచ్చామని, ఈ నాలుగు నెలల కాలంలో 120 కోట్ల ఆర్డర్ సిరిసిల్లకి ఇచ్చామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అమరవీరుల పేరు చెప్పి శవాల పేరు మీద పాలాలు ఎరుకున్నట్టు వ్యవహరించారని అన్నారు. సిరిసిల్ల నేత కార్మికులకు ఒక్క కష్టం కూడా రాకుండా చుస్కుంటామని, కేటిఆర్ ఒక ఆర్థిక సంవత్సరంలోకి మేము ఇచ్చామన్న ఆర్డర్స్ కి ఎక్కువే ఇస్తామని, కానీ తక్కువ ఇవ్వమ్అన్నారు. సిరిసిల్ల నేతన్నల బకాయిలు పేమెంట్ చేసే బాధ్యత తమదేఅన్నారు.ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి బట్టితో చర్చించామని, ఒక దశలో ఇప్పుడు తరువాత దశలో మరింత పేమెంట్ చేస్తామని స్పష్టం చేశారు. వినోద్ కుమార్ చిప్ప చేతికిచ్చి అక్కడికి ఇండస్ట్రీ తీసుకుపోయాడని, తానుపార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఎం చేశానో చెప్పడానికి సిద్దంగా ఉన్నానన్నారు. 10 సంవత్సరాల్లో మేము చేనేత వారిని కలుద్దమంటే ఆ ప్రకటిత కర్ఫ్యూ లా కలవని పరిస్థితి ఉండేదన్నారు. ఆర్డర్స్ ఇస్తామని, పెట్టుబడికి డబ్బులు కూడా మేమే ఇస్తున్నామన్నారు. పవర్ సబ్సిడీ ఇష్యూ,యార్డు ఇష్యూ అన్నిటినీ చేయడానికి సిద్దంగా ఉన్నామన్నారు. పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేశామని, సాంకేతికంగా వృత్తిని అభివృద్ధి చేస్తామన్నారు.గతంలో టెక్స్ టైల్ పరిశ్రమ వరంగల్ వెళ్తే నిరసనలు తెలిపామని,మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చామని, బీఆర్ఎస్ ప్రభుత్వం అంత్యోదయ కార్డులు ఎగరగొట్టిందన్నారు. రాష్ట్రం మొత్తం 12 వేల అంత్యోదయ కార్డు ఉంటే ఒక సిరిసిల్లలోనే 12 వేల కార్డ్స్ ఉన్నాయని, అవి తీసేసింది మీరు కాదా నిలదేశారు. రాష్ట్రంలో ఎవరైనా కలిసే విధంగా స్వేచ్చగా పాలన అందిస్తున్నామని, రాబోయే కాలంలో సాంకేతికంగా మరింత అభివృద్ధికి తీసుకెళ్తామన్నారు. చేనేత కార్మికులకు చేతి నిండా పని కలిపిస్తామని, పెండింగ్ బకాయిలు కూడా విడుదల చేస్తామఅన్నారు. ఇప్పటికీ 180 కోట్లు విడుదల చేశామన్నారు.

# ఘనంగా శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల ఏర్పాట్లు

మొదటిపేజీ తరువాయి..

యాస్మిన్ బాషా అన్నారు. కొండగట్టు పుణ్యక్షేత్రంలో శ్రీ చిన్న హనుమాన్ జయంతి ఉత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 22 వ తేది సోమవారం నుండి 24 వ తేదీ బుధవారం వరకు జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు దేవాలయ ఆధ్వర్యంలో నిర్వహించాలని అన్నారు.భక్తుల వాహనాల పార్కింగ్ కు 7 స్థలాల్లో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని,పార్కింగ్ ప్రాంతాల్లో త్రాగునీరు,శానిటేషన్ కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.భక్తుల సౌకర్యార్థం లడ్డు,పులిహోర ప్రసాదాల విక్రయములకు 14 కౌంటర్లు, కేశఖండన ప్రత్యేక దర్శనం టికెట్ల కౌంటర్లకు 12 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని,ఆయా కౌంటర్లలో 3 షిఫ్టులలో సిబ్బందిని కేటాయిస్తున్నట్లు తెలిపారు.దీక్ష స్వాముల మాల విరమణ చేయుటకు కోనేరు వద్ద గల హాల్ నందు 3 షిఫ్టులలో అర్చకులను ఏర్పాటు చేసి మాల విరమణ చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని.నూతన కోనేరులోని నీటినీ ఎప్పటికప్పుడు పంపిణి చేసి శుభ్రపరచడం జరుగుతుందని,120 షవర్ బాత్ లు మహిళలు,పురుషులకు ప్రత్యేకంగా డ్రెస్సింగ్ రూంలు ఏర్పాటు చేయడం జరుగుతుందని,కేశ ఖండనం చేసుకొనుటకు వీలుగా 1,500 మంది నాయీ బ్రాహ్మణులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.తలనీలాలు ఇచ్చే ప్రాంతంలో ఎలాంటి సంఘటనలు జరుగకుండా క్యూ పద్ధతిని పాటించే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. భక్తుల సౌకర్యార్థం వివిధ ప్రాంతాలలో 76 శాశ్వత మరుగుదొడ్లు,58 తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.దీక్ష స్వాములు కూర్చునేందుకు ప్రత్యేక పందిళ్ళు,బారికేడ్లు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ఆలయ ప్రాంగణం,రోడ్లు,ధర్మశాలాలు,చుట్టూ పక్కల పారిశుద్ధ్య పనులు నిరంతరం నిర్వహించడానికి అవసరమైన సిబ్బందిని ప్రత్యేక గౌన్లు వేసుకొని విధులు నిర్వహించుటకు ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు.ఆలయ సమీపాలు,చుట్టూ పక్కల ప్రాంతాలలో 28 చలి వెంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.వివిధ ప్రాంతాల నుండి కాలి నడకన వచ్చే భక్తులకు రేడియం స్టిక్కర్లను అందించాలని, ముఖ్యంగా రాత్రి వేళల్లో కాలి నడకన వచ్చే భక్తులకు స్టిక్కర్లు అందించడం ద్వారా వాహన ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు.కాలి నడకన వచ్చే భక్తుల దాహార్తి తీర్చేందుకు ఆయా గ్రామాలలో చలి వెంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.స్వామి వారి ఆలయం ప్రత్యేకంగా విద్యుదీపాలంకరణ చేయడం జరుగుతుందని, ఎప్పటికప్పుడు అనౌన్స్ మెంట్ ద్వారా భక్తులకు మరింత సేవలు అందించాలని సూచించారు.దేవాలయం,వివిధ ధార్మిక స్వచ్ఛంధ సంస్థల ద్వారా అన్నదాన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని,స్వచ్ఛంధ సంస్థలకు జిల్లా యంత్రాంగం అవసరమైన సహకారం అందిస్తుందని తెలిపారు.దేవాలయం లోపల,బయట 64 సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ ద్వారా 5 ఆరోగ్య కేంద్రాలను దేవాలయం లోపల, బయట ఏర్పాటు చేయడం జరుగుతుందని,వేసవి కాలం దృష్ట్యా అవసరమైన మందులు,ఓ.ఆర్.ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. దేవస్థానం తరపున పార్కింగ్ స్థలాల నుండి దేవాలయం వరకు భక్తుల సౌకర్యార్థం రెండు బస్సులను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని, విద్యుత్ సరఫరాలో అవాంతరాలు తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మతులు, తదితర ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా అవసరమైన నీటి సరఫరా కొండపైకి వచ్చే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. దేవాలయ అవసరాల నిమిత్తం నీటి వసతి కల్పించాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు రెండు అంబులెన్సు లను సిద్ధంగా ఉంచాలని రెడ్ క్రాస్ సహకారం తీసుకోవాలని సూచించారు.అగ్ని ప్రమాదాలు జరుగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతూ అత్యవసర సమయాల్లో అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని అన్నారు.కరీంనగర్, వేములవాడ,వరంగల్,మంచిర్యాల,సిరిసిల్ల,హుజురాబాద్, కోరుట్ల,మెట్ పల్లి,జగిత్యాల డిపోల నుండి భక్తుల సౌకర్యార్థం కొండగట్టుకు బస్సుల సౌకర్యం కల్పించాలని ఆర్టీసి అధికారులను ఆదేశించారు.భక్తులకు మంచి సౌకర్యాలు కల్పిస్తూ స్వామి వారి దర్శనం కలిగించే విధంగా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు.జిల్లా యంత్రంగం ఆధ్వర్యంలో అధికారులను జాతర సమయంలో పంపించడం జరుగుతుందని తెలిపారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి లోబడి అధికారులు తమ విధులను నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, అదనపు ఎస్పి వినోద్ కుమార్,డిఎస్పి రఘు చందర్, కొండగట్టు ఆలయ ఈ.ఓ.చంద్రశేఖర్,జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సారధ్యంలోని అభివృద్ధి సాధ్యం

మొదటిపేజీ తరువాయి..

రైతుల గురించి మాట్లాడే అర్హతనే లేదని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు అన్నారు. సోమవారం కోరుట్ల నియోజకవర్గం మ ల్లాపూర్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ముత్యంపేట చక్కెర కర్మాగారాన్ని తెరిపించకపోతే తాను షుగర్ ఫ్యాక్టరీ గేటు వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటానని చెప్పి మీ తండ్రి ఎమ్మెల్యేగా గెలిచాడన్నారు. కానీ నేటి వరకు ఆయన పదవీకాలం పూర్తయినంతవరకు ఫ్యాక్టరీ తెరిపించలేదని దీనికి ఏం సమాధానం చెబుతవన్నారు మీ తండ్రి కొడుకులు కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేశారని కృష్ణ రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల ప్రణాళికలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ బిజెపిలు కలిసి మూసివేసిన చక్కెర కర్మాగారాలను తిరిగి తెరిపిస్తామని పేర్కొన్నామని ఇచ్చిన మాటకు కట్టుబడి త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ ఖచ్చితంగా తెరిపిస్తామని అన్నారు. గత సంవత్సరం అక్టోబర్ నవంబర్ నెలలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సమయంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుండి పది టి ఎం సి ల నీటిని దొంగ చాటుగా సిద్దిపేట ప్రాంతానికి తరలించకపోయారని ఆ నీటిని ఫామ్ హౌస్ కు ఉపయోగించుకున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ పరిశ్రమల శాఖ మంత్రిగా ఉండగా కోరుట్ల నియోజకవర్గం లో ఉన్నటువంటి ముత్యంపేట చక్కెర కార్మాగారన్నీ ఎందుకు తెరిపించలేదో ప్రజలకు జవాబు చెప్పాలని కృష్ణారావు అన్నారు. 2018 లో జరిగిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రంలోని రైతులందరికీ రుణ మాఫీ చేస్తామని టిఆర్ఎస్ పార్టీ హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలోని 85% మంది రైతులను టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని కేవలం 15 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసిందని ఇంత మోసం గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదని దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా రైతులకు రుణమాఫీ చేసి తీరుతుందని ఈ మేరకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ తోచర్చలుజరుగుతున్నాయని అన్నారు. చర్చలు ముగిసిన అనంతరం రైతు రుణమాఫీ కచ్చితంగా ఉంటుందన్నారు. నూటికి నూరు శాతం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని కృష్ణారావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షునిగా మాజీ జెడ్పిటిసి సభ్యులు జలపతి రెడ్డిని నియమించిన సందర్భంగా జువ్వాడి కృష్ణారావుఅభినందించారు. అంతకుముందు మాట్లాడిన జలపతి రెడ్డి తన నియామకానికి సహకరించిన జగిత్యాల జిల్లాలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిఎమ్మెల్యే లు లక్ష్మణ్ కుమార్ ఆది శ్రీనివాస్ మేడిపల్లి సత్యం కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు లకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహకారంతో పార్టీని మరింత ముందుకు తీసుకుపోదామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పుంద్ర శ్రీనివాసరెడ్డి , కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అబ్బూరి నాగరాజు బండారి రమేష్ , నూతిపెల్లి రాజం , ఎర్ర భూమయ్య, కోటగిరి ఆనంద్,మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జట్టిలింగం యువజన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి, శేఖర్ చిప్ప లక్ష్మీం, మరిపెల్లి మల్లయ్య, మైపాల్ జమాల్,ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల కష్టాలు తీర్చేందుకే ఎన్నికల బరిలో

మొదటిపేజీతరువాయి..

సమావేశంలోమానసపాల్గొన్నారు... ఈ సందర్భంగాస్వతంత్రఎంపీఅభ్యర్థి పేరాలమానస మాట్లాడుతూతను చిన్నతనంలోనేతండ్రిని కోల్పోయి పేదలకష్టాలనుతనేస్వయంగాఅనుభవించానని అలాంటిపరిస్థితులుఏఒక్కరికి రాకూడదనే పేదవిద్యార్థులకుఉచితమెరుగైనవిద్యను అందించాలనేదృఢసంకల్పంతోఉన్నానని తెలిపారు..నిరుపేదలకువైద్యంచేయించుకునే స్తోమతలేకఎంతోమందిమరణించినసంఘటనలుచూశానని అలాంటినిరుపేదలకునాణ్యమైన వైద్యాన్నిఉచితంగాఅందిస్తానని అన్నారు..ప్రస్తుత కాలంలోరైతులకునోటికివచనపంటఎండిపోతుందని రైతులనునాటిబిఆర్ఎస్ప్రభుత్వంకానీనేటి కాంగ్రెస్ప్రభుత్వంకానీపట్టించుకున్నపాపానపోలేదనివిమర్శించారు..పార్లమెంట్ నియోజకవర్గంలోఏడుఅసెంబ్లీనియోజకవర్గాలుఉన్నాయని ఏడుగురుఎమ్మెల్యేలుఎవరుసక్రమంగాపనిచేసిన పనిచేయకున్నపార్లమెంటుస్థానానికిఎంపీగాగెలిపించినట్లయితేకరీంనగర్పార్లమెంటుపరిధిలోని అన్నిగ్రామాలప్రజలకుసరైనన్యాయంచేయుటకు సిద్ధంగాఉన్నానని చిన్నప్పటినుంచిఅన్నిసమస్యలను చూస్తూపెరిగానని,ఏఒక్కనాయకుడుతమ స్వార్థంకోసమేతప్ప పేదలకోసంపనిచేసినదాఖలు లేవనివిమర్శించారు.. అంతేకాకతల్లిదండ్రులు కష్టపడిఅప్పుచేసిపిల్లలనిచదివించి పెద్దవాళ్ళనిచేస్తే ప్రభుత్వాలుసరైనఉద్యోగంనోటిఫికేషన్లుఇవ్వక చాలామందియువకులునిరుద్యోగులమిగిలిపోతూ తల్లిదండ్రులఆశయాలనునెరవేర్చలేకఎంతోమంది తమలోతాముకుమిలపోతూఆత్మహత్యలకు పాల్పడుతున్నసందర్భాలనుచూస్తున్నామనివీటన్నింటినీరూపుమాపిఉద్యోగాలకల్పనకుపాటుపడతానని ఈసందర్భంగాహామీఇచ్చారు.. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పేరుకుమాత్రమేఉన్నాయని,వాటి అమలుక్షేత్రస్థాయిలోఅసలుజరగడంలేదనివిమర్శించారు. అర్హులైనవారికిమాత్రమేప్రభుత్వ పథకాలుఅందేవిధంగాఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటానని అన్నారు... అన్నిరంగాలలో సమస్యలుచాలాఉన్నాయని, కరీంనగర్పార్లమెంట్ పరిధిలోసమస్యలు ఉపాధికల్పన, నూతనఔత్సాహకులకుఅవకాశాలుకలిపిస్తూ, నిరుద్యోగయువకులకుఉద్యోగఅవకాశాలనుకల్పిస్తూ, రైతులపంటకు గిట్టుబాటుధరవచ్చేలాపోరాడుతానని తెలిపారు. కరీంనగర్ఎంపీస్థానానికిఇప్పటివరకుమహిళలకు అవకాశంఇవ్వలేదనిఇప్పటికైనాఅవకాశంకల్పించి భారీమెజారిటీతోగెలిపిస్తే రాష్ట్రనలుమూలాల నుంచియువతీయువకులు, మేధావులుతనకు మద్దతుఇవ్వాలని పేరాలమానసకోరారు..

# సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయండి

మొదటిపేజీతరువాయి..

చేయాలని పేర్కొన్నారు. గన్నీ సంచులతో కాప్రా పురుగు రాకుండా రైస్ మిల్లర్లు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాప్రా పురుగు సోకకుండా సర్వీస్ ప్రొవైడర్ సూచనలు పాటించాలని పేర్కొన్నారు. వాటి నివారణ పై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. చనిపోయిన కాప్రా కలిగిన బియ్యం బస్తాలను తీసుకునేందుకు అనుమతిస్తామని ఎఫ్సీఐ జీఎం తెలిపారని కలెక్టర్ వివరించారు. సీఎంఆర్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రెండు రోజులకొకసారి సమీక్ష నిర్వహిస్తు న్నారని చెప్పారు. దీనిపై ప్రత్యేక దృష్టిసారించారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జమ్మికుంట ఏరియాకు సంబంధించిన బియ్యం బస్తాలను నిల్వ చేసేందుకు హసన్ పర్తిలో గోదాం ఏర్పాటుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే రైస్ మిల్లర్లు నేరుగా అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. నాణ్యత ప్రమాణాలు, నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. ఎఫ్సీఐ ఏరియా మేనేజర్ విశాల్ గుప్తా మాట్లాడుతూ రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎఫ్సీఐ గోదాముల్లో స్థల కొరత నివారించేందుకు ప్రత్యేక దృష్టిసారిస్తున్నామని తెలిపారు. కరీంనగర్ ఏరియాలో మూడు చోట్ల 20వేల మెట్రిక్ టన్నుల బియ్యం నిల్వ చేసేలా స్థలం కేటాయించాలని ప్రధాన కార్యాలయానికి లేఖ రాశామని పేర్కొన్నారు. గన్ని సంచులతో వస్తున్న కాప్రా పురుగు నివారణ పై రైస్ మిల్లర్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎదురవుతున్న ఇబ్బందుల పై రైస్ మిల్లర్లు తమతో ఎప్పుడైనా చర్చించవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్, ఎఫ్సీఐ మేనేజర్ (ప్రొక్యూర్ మెంట్ ) రాజేంద్రప్రసాద్, డీసీఎస్ఓ గౌరీ శంకర్, సివిల్ సివిల్ సప్లైస్ డీఎం రజనీకాంత్, ఏసీఎస్ఓ సురేశ్, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు బోయిన్పల్లి ప్రభాకర్ రావు, సుధాకర్ రావు, కరుణాకర్, ఎఫ్సీఐ అధికారులు, గోదాం ఇన్చార్జులు, పలువురు అధికారులు, రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.



## చైతన్య నగర్ వాడకట్టు సంఘం అధ్యక్షునిగా పుల్లూరు నవీన్

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి) : స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుడుపుల్లూరు నవీన్ మూడవసారి చైతన్య నగర్ వాడకట్టు సంగం అధ్యక్షునిగా సోమవారం ఏక గ్రీవంగా ఎన్నికైనారు ఈ సందర్భంగా స్నేహలయా ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు నవీన్ కుమార్ ను సభ్యులు ఘనంగా సన్మానించడం జరిగింది అనంతరం నవీన్ కుమార్ మాట్లాడుతూ వాడకట్టు సంఘ సభ్యులకు అన్ని రకాలుగా, అన్ని విధాలుగాఅండగాఉంటాననితెలిపారు.ఈకార్యక్రమంలో స్నేహాలయ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోటకిరణ్కుమార్,బండారిప్రసాద్,ఎలగందుల వేణు,బండారి ప్రసాద్ లతోపాటు పలువురు పాల్గొనడం జరిగింది.

## జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలు



మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి) :మెట్ పల్లి పట్టణంలో సోమవారం జ్ఞానోదయ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ముందస్తు ఉగాది వేడుకలు ఘనంగా జరిపారు. ఉగాది పండుగను పురస్కరించుకొని ముందస్తుగా కాలేజీ ఆవరణలో ఉగాది పండుగ ప్రత్యేక పూజలు చేసి అనంతరం విద్యార్థిని విద్యార్థులకు ఉగాది పచ్చడి పంపిణీ చేశారు. అనంతరం కరస్పాండెంట్ ఇల్లేందుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కాలేజీలో ముందస్తు ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమం ఉంటుందని, అదేవిధంగా ఈ సంవత్సరం తెలుగు సాంప్రదాయ ప్రకారం కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. విద్యార్థిని విద్యార్థులు తెలుగు సాంప్రదాయం ప్రకారం ఉగాది సంవత్సర వేడుకలు జరుపుకుంటారని అన్నారు.ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ఇల్లెందులశ్రీనివాస్,ప్రిన్సిపాల్ సంతోష్ ,వైస్ ప్రిన్సిపాల్ రాజు అధ్యాపక బృందం, విద్యార్థులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ పండుగకు ఏర్పాట్లు పూర్తి మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాల, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి): జగిత్యాల పరిధిలోని పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలోని మజీద్, ఈద్గా వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో చేపడుతున్న సౌకర్యాలను మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి పరిశీలించారు. లైటింగ్ శానిటేషన్ త్రాగునీరు ఇబ్బందులు లేకుండ చూడాలని తగినంత బ్లీచింగ్ పౌడర్ చల్లాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. ప్రార్థన సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండ చూడాలని రంజాన్ పండుగను ముస్లిం సోదర సోదరీమణులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవడానికి అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దుర్గయ్య, నాయకులు మన్సూర్ భాయ్, భారీ భాయ్, నీలం పెద్దులు తదితరులు పాల్గొన్నారు.



# పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి కి తగిన బుద్ధి చెప్పాలి

### ఏ ఐ టి యూ సి అధ్యక్షులు సీతారామయ్య



గోదావరిఖని, ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి): కార్మిక వ్యతిరేక విధానాలు ఆలంబిస్తున్న బిజెపి కి పార్లమెంటు ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు.సోమవారం ఆర్జీవన్ జిడికె 11ఇంక్లైన్ లో జరిగిన గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వల్ల సింగరేణి లో కొత్త గనులు రావడం లేదని ఆరోపించారు.సింగరేణి లో పది సంవత్సరాలుగా కొత్త గనులు రావడం లేదని, పాత గనులను మూసి వేసి ఓపెన్ కాస్ట్ లుగా మారుస్తున్నారని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కొత్త చట్టం తేవడం,కొత్త గనులు రావాలంటే టెండర్ లో పాల్గొని వేలం పాట ద్వారా దక్కించుకోవాల్సన పరిస్థితి నెలకొందని వాపోయారు.దీని వల్ల కొత్త గనులు దక్కించుకునేందుకు ప్రైవేటు వ్యక్తులు వేలం పాట ద్వారా దక్కించుకుంటున్నారని, పది సంవత్సరాల క్రితం ఇలాంటి పరిస్తితి లేదని ఆయన గుర్తు చేశారు. కొత్త గనులు రావాలంటే చట్టం లో మార్పులు జరగాలని అందుకు కార్మిక వ్యతిరేక బిజేపి కి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి వంద రోజులు గడిచినా ఇప్పటికీ గెలిచిన సంఘాల కు గుర్తింపు పత్రాలు ఇవ్వలేదని, ఇవ్వాలని కేంద్ర కార్మిక అధికారులకు, యాజమాన్యం కు లేఖ రాసినట్లు చెప్పారు.. ఒకరి పై ఒకరు నెపం వేసుకుంటూ పార్లమెంటు ఎన్నికల కోడు పేరు తో గుర్తింపు సంఘం పత్రాలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా ఎన్నికల కోడ్ తో సంబంధం లేకుండా కేంద్ర కార్మిక శాఖా గాని, యాజమాన్యం గాని పత్రాలు ఇచ్చె విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా ఏఐటియుసి గెలిచిన తర్వాత ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేయించడం జరిగిందని, అదేవిధంగా కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ బోధించె విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. సింగరేణి లో గుర్తింపు సంఘం గా గెలిచిన తర్వాత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యం కు లేఖ రాసినట్లు చెప్పారు. మార్చి వరకు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించాల్సి ఉన్నందున యాజమాన్యం తో సమస్యల పరిష్కారం పై ఒత్తిడి పెంచలేదని, ప్రస్తుతం సింగరేణి లో అనుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించిన సందర్భంగా కార్మిక వర్గం కు అభినందనలు తెలిపారు. సింగరేణి లో అనేక పెండింగ్ సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా కొత్త మైన్స్ రావాలని, కార్మికుల స్వంత ఇంటి పథకం అమలు చేయాల్సిన అవసరం ఉందని, ప్రమోషన్ లు రావాల్సి ఉందని, గనుల్లో పాత పడ్డ యంత్రాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గోదావరిఖని లో రోడ్డు వెడల్పు పేరుతో కార్మికుల క్వార్టర్స్ ను తొలగించకూడదని, ఏదైనా చట్ట ప్రకారం చేయాలని, కార్మికులను యాజమాన్యం ఇబ్బంది పెట్టకూడదన్నారు. అభివృద్ధి కి ఏఐటియుసి వ్యతిరేకం కాదని, కార్మికులకు నష్టం జరుగకుండా చర్యలు తీసుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గని పిట్ సెక్రటరీ మోదుగుల సంపత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్ ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, గౌడిశల నరేశ్, సిద్దమల్ల రాజు, ఆరెల్లి రాజేశ్వరరావు, ఇనుముల రాజమౌళి, కాంపెల్లి జగదీశ్ పాల్గొన్నారు.

# లలిత కళా సమితి వారి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థలం నుంచి కేలి కార్యక్రమం

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి లలిత కళా సమితి ఆధ్వర్యంలో ఉగాది రంగస్థల నృత్య కేలి కార్యక్రమం ఘనంగా జరిగింది.లలిత కళా సమితి అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ గార్డెన్ లో శాస్త్రీయ జానపద నృత్యాలు కళా నాట్య విన్యాసాలు పలువురిని ఆకర్షింప చేశాయని ఆయన పేర్కొన్నారు. కళాకారులు కళాభిమానులు సన్మాన గ్రహీతలు లక్ష్మణ స్వామి ప్రముఖ కళాకారులు,సినీ నటులు గోదురు మురళి,లకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ధర్మపురి ఆలయ మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు చేతుల మీదుగా కళాకారులకు సన్మాన, సత్కారాలు చేశారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కళాకారులకు పెట్టింది పేరు తెలంగాణలోని జగిత్యాల జిల్లాలో మన మెట్ పల్లి ప్రాంత మని ఆయన కొనియాడారు.అంతే కాకుండా అత్యధిక మంది కళాకారులు మన వద్దనే ఉన్నారన్నారు. అలాగే లలిత కళా సమితి భవన నిర్మాణానికి ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు తనవంతుగా ప్రభుత్వం దృష్టికి వెళ్లి సహాయం చేస్తానన్నారు. కళాకారులకు అన్ని విధాల ప్రభుత్వం తరఫున సహాయం సహకారాలు అందించే పథకాలు వర్తింప చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.లలితా కల సమితి తరఫున జువ్వాడి కృష్ణారావు కు సమితి అధ్యక్షులు గంగాధర్, కళా సమితి సభ్యులు ఘనంగా సన్మానం చేశారు .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగాధర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జట్టిలింగం , నవీన్ కుమార్ ,కోటగిరి వెంకటస్వామి, కోటగిరి చైతన్య ,మర్రి భాస్కర్, చొప్పరి శ్రీనివాస్ కళాకారులు భూపతి గౌడ్, భుజంగరావు, అందె మారుతి, సంజీవ్, మధు, నరేష్, సూర్య, టి శ్రీకాంత్, శేఖర్, శివానందం, అపర్ణ, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



# నేత్రదాత స్ఫూర్తి ప్రదాత బర్ల రాజమ్మ

### సంస్మరణ సభలో నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం అందజేత..

ముత్తారం ఏప్రిల్ ,08 (ప్రజా జ్యోతి): మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన బర్ల రాజమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా నేత్రదానం చేసి ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించింది ఈ సందర్భంగా లక్కారం గ్రామానికి చెందిన బర్ల రాజమ్మ అందరికీ స్ఫూర్తిగా నిలిచారని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి, లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ కొనియాడారు. ఇటీవల రాజమ్మ సంస్మరణ సభను సదాశయ ఫౌండేషన్ లయన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇటీవల అనారోగ్యంతో రాజమ్మ మృతి చెందగా, సాయిరాం గార్డెన్ అయిలి మధు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ శ్రీనివాస్ మృతుని నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. దింతో స్పందించి నేత్రాలను దానం చేసిన మృతుని భర్త రాజయ్య కుమారులు లింగయ్య సదానందం లకు ప్రోత్సహించిన శ్రీనివాస్ ని నల్లవెల్లి శంకర్ ను ఈ సందర్భంగా అభినందించారు. నేత్ర అవయవ శరీర దానాలపై ప్రధాన కార్యదర్శి లింగమూర్తి అవగాహన కల్పించారు నేత్రదాతకు ఘనంగా నివాళులర్పించారు అనంతరం నేత్రదాత కుటుంబ సభ్యులకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ముత్తారం మాజీ ఎంపీపీ అత్తి చంద్రమౌళి చేతుల మీదుగా సదాశయ అభినందన పత్రాన్ని అందజేశారు. నేత్రదాత కుటుంబ సభ్యులను లైన్స్ క్లబ్ ఆఫ్ కమాన్పూర్ అధ్యక్షులు సాన రామకృష్ణా రెడ్డి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి భీష్మాచారి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు రాజమౌళి గౌరవ సలహాదారులు నూక రమేష్ సభ్యులు బండ్ల రవీందర్ ఐలి మధు తదితరులు అభినందనలు తెలిపారు.






## ఈద్గా మైదానంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ అధికారులు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణ పరిధిలోని వెంకట్ రావ్ పేటలో సోమవారం మున్సిపల్ కమిషనర్ టి. మోహన్ ఆధ్వర్యంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా మైదానంలో పారిశుద్ధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ ఈద్గా మైదానంలో, పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించాలన్నారు. పవిత్ర రంజాన్ పండుగ రోజున త్రాగునీరు ఏర్పాటు చేయాలని, నమాజ్ కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ గుర్రం రత్నాకర్,ముజీబ్ , నరసయ్య, పారిశుద్ధ్య కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# వస్త్ర పరిశ్రమపై 12 శాతం జీఎస్టీ విధించింది బిజెపి ప్రభుత్వమే

**చేనేత,టెక్స్ టైల్ బోర్డును రద్దు చేసింది మోధీ ప్రభుత్వమే**
**పవర్ లూమ్ కస్టర్ వరంగల్ కు వెళితే ఎంపి ఏం చేస్తున్నట్లు**
**సిరిసిల్లా ఎమ్మెల్యే, ఎంపీలు నేతకార్మికులను రెచ్చగొడుతున్నారు**
**రవాణ, బి.=సి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్**



సిరిసిల్ల, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని విద్యానగర్ లో గల కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సిరిసిల్ల కేంద్రంగా చేనేత కార్మికులతో బిఆరెస్ ,బీజేపీ పార్టిలు రాజకీయ ఆటలాడుతున్నాయని తెలిపారు. మేము అధికారంలోకి వచ్చి 4 నెలలు మాత్రమే అవుతుందని, గత 10 సంవత్సరాలుగా ఈ రెండు ప్రభుత్వాలు చేనేత కార్మికులకు ఎం చేసాయో చెప్పాలన్నారు.నేతన్నల పేరు మీద బిజెపి,బిఆర్ ఎస్ పార్టీలు శవ రాజకీయాలు చేస్తున్నాయని, వారు చేస్తున్న రాజకీయాన్ని నేతన్నలకు , మీ అందరికీ చెప్పడానికే ఇక్కడికి వచ్చామని పేర్కొన్నారు.స్వతంత్రం అనంతరం నేతన్నల ప్రయోజనం కోసం ఏమైనా చేసిందంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు.బీజేపీ ప్రభుత్వం వస్త్ర పరిశ్రమ మీద 12 శాతం జీఎస్టీ విధించడమే కాకుండా,జాతీయ చేనేత బోర్డు,టెక్స్ టైల్ బోర్డును బీజేపీ ప్రభుత్వమే రద్దు చేయడమే కాకుండా, మహాత్మ గాంధీ గుణకర్ భీమా యోజన,icici నాబార్డు ఆరోగ్య భీమా ను రద్దు చేసిందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా SIDP పథకం ద్వారా పారిశ్రామిక అభివృద్ధి ప్రమోషన్ల కింద వేల కోట్ల నిధులు చేసిందని,కాని మన అసమర్ధ పార్లమెంట్ సభ్యుడు, ఈ నెల 10 నాడు దీక్ష చేయనున్న, ఏం.పి తమిళనాడు కి ఎంత వచ్చాయని, మన రాష్ట్రానికి ఎంత తెచ్చారని ప్రశ్నించారు. 550 కోట్ల బకాయి ఏవరి పాపం, టెక్స్ టైల్ ఇండస్ట్రిలో ఉమ్మడి జిల్లాలో సిరిసిల్ల నంబర్ 1,సిరిసిల్ల కు పవర్ లూమ్ కస్టర్ కావాలని మేం అడిగామని, అప్పుడు కనీసం నోరెత్తని పార్లమెంట్ సభ్యుడు ఏం ముఖం పెట్టుకొని 10 నాడు దీక్ష చేయబోతున్నావని ఏద్దేవా చేశారు. మాకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిన ఎవరి పైనైనా కక్ష సాధింపు చర్యలు చెప్పటామా అని ప్రశ్నించారు. రాష్ట్ర అప్పులలో బతుకమ్మ చీరలకు సంబంధించినవే 300 కోట్లు, ఆ బకాయిలు ఎందుకు చెల్లించలేదని అన్నారు.అన్ని సహకార సంఘాలలో పని చేసే ప్రతి ఒక్కరికీ పని ఇవ్వాలనే మా ఉద్దేశ్యమని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఉన్న ప్రభుత్వం" మాకు పని లేదన్న మాట వినబడకుండ పని కల్పిస్తున్నామని, జీఓ నంబర్ 1 ద్వారా రాష్ట్రంలో అన్ని చేనేత సంఘాల నుండి వస్త్రాల కొనుగోలు చేయడానికి జీఓ తీసుకొచ్చామని తెలిపారు. ఈ నాలుగు నెలల కాలంలో 120 కోట్ల ఆర్డర్ సిరిసిల్ల కు ఇచ్చామన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అమరవీరుల పేరు చెప్పి శవాల మీద ప్యాలాలు ఎరుకున్నట్టు వ్యవహరించారని,ఇప్పుడు కూడ నేతన్న మరణాల పేరిట పబ్బం గడిపే పనిలో ఉన్నారని దుయ్యబట్టారు.నేతన్నలకు చావు మార్గం కాదని, ప్రతిపక్ష పార్టీలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని హితవుపలికారు. మేమంతా కలిసి సిరిసిల్ల నేత కార్మికులకు ఒక్క కష్టం కూడా రాకుండా చుస్కుంటామని భరోసా ఇచ్చారు. వినోద్ కుమార్ ఇక్కడ ప్రజలకు చిప్ప చేతికిచ్చి, అక్కడికి ఇండస్ట్రీ తీసుకుపోయాడని, నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు ఎం చేశానో చెప్పడానికి సిద్దంగా ఉన్నామని సవాలు చేశారు.మీరు ఎం చేశారో చెప్పకుండా అక్షింతలు పేరుతో ఓట్లు అడుగుతున్నారని, నరేంద్ర మోడీ పేరు చెప్పి కూడా ఓట్లు అడిగే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. నేతన్నలు వీరి ట్రాప్ లో పడవద్దని,.మేము నష్టం చేస్తే మమల్ని నిలదీయండని,మీకు అండగా ఉంటామని హామి ఇచ్చారు. గత10 సంవత్సరాల్లో మేం చేనేత కార్మికుల్ని కలుద్దామంటే ఆ ప్రకటిత కర్ఫ్యూ లా కలవని పరిస్థితి ఉండేదని అసహనం వ్యక్తం చేశారు. పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేశాం,సాంకేతికంగా వృత్తిని అభివృద్ధి చేస్తామని తెలిపారు.నేతన్న గీతన్న వేరు కాదన్నారు. సిరిసిల్ల నేతన్నలకు ఏ ఇబ్బంది ఉన్న, మాదృష్టికి తీసుకురావాలని కోరారు.అధికారులకు సైతం ఈ సమావేశం ద్వారా తెలియజేస్తున్నానని ,విద్యుత్ బకాయిలున్న ఇబ్బంది పెట్టవోద్దని తెలిపారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చామని,మా ప్రభుత్వం అంత్యోదయ కార్డులు ఇస్తే, బిఆర్ ఎస్ తొలగించిందని గుర్తుచేశారు.రాష్ట్రం మొత్తం 12 వేల అంత్యోదయ కార్డు ఉంటే ఒక సిరిసిల్ల లోనే 12 వేల కార్డ్స్ ఉన్నాయని,వాటిని తొలగించింది మీరు కాదా అని ప్రశ్నించారు. శవాల మీద రాజకీయాలు చేయకండని హెచ్చరించారు.ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , కే.కే మహేందర్ రెడ్డి,చొప్పదండి ప్రకాశ్ , నాగుల సత్యనారాయణ, సంగీతం శ్రీనివాస్ , ఆకునూరి బాలరాజు, సూర దేవరాజు, కాముని వనిత,వేల్మల స్వరూప,నళిని కాంత్ ,తిరుపతీ రెడ్డి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణ కొరకు ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

కోరుట్ల ఏప్రిల్ 8 ప్రజా జ్యోతి: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలందరికీ తాగునీటి సరఫరాలో ఇబ్బందులు ఏర్పడకుండా కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు కోరుట్ల మున్సిపల్ కమిషనర్ తిరుపతి తెలిపారు. డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, తెలంగాణ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారిచేసినారు. అట్టి ఆదేశాల ప్రకారం పురపాలక సంఘ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.టోల్ ఫ్రీ 18004254346 మరియు హెల్ప్ లైన్ నెంబర్ల 08725299961 ల ద్వారా ఉదయం 6:00 గం" నుండి సాయంత్రం 6:00 గం" ల వరకు పట్టణ ప్రజలకు త్రాగునీటి సరఫరా లో ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు ఫిర్యాదు చేసినచో మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి మీ యొక్క తాగునీటి సమస్యలను పరిష్కరించగలరనీ తెలిపారు. కావున ప్రజలు ఈ టోల్ ఫ్రీ నెంబర్ను ఉపయోగించి తాగునీటి ఇబ్బందుల నుంచి బయట పడాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

## మృతదేహానికి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జువ్వడి కృష్ణారావు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు రాజేష్ ముదిరాజ్ అనారోగ్యంతో సోమవారం మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు రేగుంట రోడ్డు లోని రాజేష్ నివాసానికి వెళ్లి మృతదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. భగవంతుడు రాజేష్ ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. కృష్ణారావు వెంట మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జెట్టిలింగం, ఆడెపు రమణ తదితరులు ఉన్నారు.



# కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్**





కరీంనగర్, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): కరీంనగర్ జిల్లా ఎన్ఎస్యుఐ అధ్యక్షుడు మునిగంటి అనిల్ కుమార్ అధ్యక్షతన వహించిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు,ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ సోమవారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి బల్మూర్ వెంకట్ ఎమ్మెల్సీ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో ఎన్ ఎస్ యుఐ పాత్ర ఉందని సీఎం, డిప్యూటీ సీఎం కాంగ్రెస్ ఎమ్మెల్యే లు చెప్పారన్నారు. అందుకే సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాడనికి ప్రతినిధిగా ఎమ్మెల్సీ ఇచ్చారన్నారు. మరోసారి ఎన్ ఎస్ ఐ నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎలాగైతే రాష్ట్రంలో పార్టీ అధికారంలోకి రావాలని పని చేశామో, అలాగే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పని చేయాలన్నారు. ఎమ్మెల్సీ పదవి కంటే కూడా నాకున్న అతిపెద్ద బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఉందన్నారు. రాష్ట్రం పార్టీ ఇచ్చిన గ్యారెంటిలని అమలు చేసిందన్నారు. కరీంనగర్ బీజేపీ పార్లిమెంట్ అభ్యర్థి వర్షాలు పడ్డప్పుడు బండి పోతే బండి ఇస్తామన్నారు. ఇప్పుడు మనం కరీంనగర్ లో బండిని మాయం చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. బండిని మాయం చేయకపోతే కరీంనగర్ అభివృద్ధి జరుగదని, యువకులకు ఉద్యోగాలు రావన్నారు. బండి సంజయ్ కి గుణపాఠం చెప్పాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించే అభ్యర్థిని భారీ మెజారిటీ తో గెలిపించాలన్నారు. బీజేపీ నాయకులు మతం పేరు మీద రాజకీయం చేస్తున్నారని తెలిపారు. ఒక కార్యకర్తగా మనం బీజేపీ గురించి చెప్పాలని అన్నారు. బీజేపీ నాయకుల మాదిరి ఈ దేవుడికే మొక్కలి, ఇది తినాలి అనేవాళ్ళము కాదన్నారు. పేద ప్రజల అవసరాలు చూస్తూ దేవుడి పై నమ్మకం కలిపిస్తామన్నారు. కానీ బీజేపీ కేవలం దేవుడి పైనే రాజకీయాలు చేస్తుంది తప్ప ప్రజలకు అవసరమున్న విషయాలు పట్టించుకోదన్నారు. కరోన సమయంలో మెడిసిన్ కనిపెట్టండి అంటే గరిటేతో పల్లంపై కొట్టాలని మోడీ అన్నారు. అలా ఊరికే చేయలేదు మోడీ నేను చెప్తే ప్రజలు ఎలా వింటారో టెస్ట్ చేసుకున్నాడని, ఎలాగైతే నార్త్ కొరియా కిమ్ జాన్ తను ఎలా హెయిర్ స్టైల్ చేసుకుంటే అలాగే చేయించుకోవాలని ,ఏం తింటే అది తినాలి అనే నియంతృత్వ పాలన చేశారన్నారు. మోడీ ఇక్కడ కూడా ప్రజలను అలాగే చేయాలని అలాగే పరిపాలించాలని అనుకుంటున్నారని, మనం అలా కాకుండా రాహుల్ గాంధీని ప్రధానిగా చేయాలన్నారు. బండి సంజయ్ ని అడగండి కరీంనగర్ కోసం ఏం చేశారని, ఇల్లంతకుంటా సీతారమచంద్ర స్వామి దేవాలయానికి, కొండగట్టు అంజన ఆలయానికి, వేములవాడ రాజన్న గుడికి ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలన్నారు. ఊరికే మతంపై యువకులను, ప్రజలను రెచ్చగొట్టడం మానేయాలన్నారు. కరీంనగర్ ప్రజలు ఈసారి బండి సంజయ్ కి బుద్ధి చెప్పాలని సూచించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలి

**నిర్దేశిత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ చేపట్టాలి**
**జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

సుల్తానాబాద్, ఏప్రిల్ 08 ( ప్రజా జ్యోతి) ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి సకాలంలో నిర్దేశిత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ జి వి శ్యామ్ ప్రసాద్ లాల్ అధికారులను ఆదేశించారు . సోమవారం సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి సాయి సరస్వతి ఇండస్ట్రీస్, బొంతకుంట్లపల్లిలోని నందిని ఇండస్ట్రీస్, స్రవంతి ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ఖరీఫ్ 2023 కు సంబంధించి రైస్ మిల్లింగ్ ప్రక్రియ సకాలంలో పూర్తి చేస్తూ ఎప్పటి కప్పుడు ఎఫ్.సి.ఐ కు రైస్ డెలివరీ చేయాలని, పూర్తి సామర్థ్యం మేరకు రైస్ మిల్లులను నడపాలని, సకాలంలో నిర్దేశించిన లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లుకు కేటాయించిన దాన్యం, సరఫరా చేసిన బియ్యం, రైస్ మిల్లులో అందుబాటులో ఉన్న ధాన్యం, తదితర వివరాల రిజిస్టర్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవీందర్, సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ హైస్కూల్లో ఉగాది వేడుకలు

బోయినిపల్లి, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): బోయినిపల్లి మండలంలోని విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ముందస్తు ఉగాది వేడుకలను ప్రధానోపాధ్యాయులు బొలగం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉగాది పచ్చడను తయారుచేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అందజేశారు. అనంతరం తెలుగు పండిట్ పాక మోహనకృష్ణ పంచాంగ శ్రావణం వినిపించారు.



# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు అవగాహన సదస్సు

**అదేశించిన జిల్లా కలెక్టర్**





జమ్మికుంట, ఏప్రిల్8( ప్రజా జ్యోతి): జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం జమ్మికుంట ఎంపీడీఓ కార్యాలయం లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వహించారు..ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొప్పెల భీమేష్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలు ప్రభుత్వ నియమాలు పాటించి పాఠశాలలను బలోపేతం చేయాలని అన్నారు.సేవాభావంతో ఎలాంటి లాభాపెక్షను ఆశించకుండా పని చేయాలని సూచించారు. జమ్మికుంట మండలాల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ కి కన్వీనర్ గా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గ్రామ సమైక్య సంఘం అధ్యక్షురాలు చైర్మన్ గా వ్యవహరిస్తారని తెలిపారు....పాఠశాలలోని ప్రతి తరగతి లో విద్యార్థుల తల్లులను ముగ్గురి చొప్పున ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఎన్నుకొని పాఠశాల అభివృద్ధి పనులకు, పిల్లల సమగ్ర సమస్యల పరిష్కారించడానికి ఈ కమిటీ పనిచేస్తుందని అన్నారు. పాఠశాల సముదాయ ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం మాట్లాడుతూ ప్రభుత్వం అధికారుల పైన నమ్మకం తో ఏ భాధ్యత ను అప్పగించిందో ఆ పనిని కలసి పూర్తి చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో ఏపీఎం డి. శ్రీనివాస్ మాటాడుతు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలలో వి ఓ లు తమ వంతు సహాయ సహకారాలు అందించి పాఠశాలలను ఇంకా ముందుకు నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమం ఎంపీ ఓ సతీష్ కుమార్, ఏఈ శ్రీకాంత్, ఏ డీ ఎం సీ మల్లేశ్వరి, ఎంపిడిఓ సూపర్డెంట్, మండలంలోని స్పెషల్ ఆఫీసర్స్ ,మండల నోడల్ అధికారి పద్మ మేడం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, సమ్మయ్య, ఉపాధ్యాయులు, అన్ని పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాలల చైర్మన్ లు,సి ఆర్ పి రవి తదితరులు పాల్గొన్నారు.

# ఒలింపియాడ్ లో సత్తా చాటిన శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు



జమ్మికుంట, ఏప్రిల్ 08( ప్రజా జ్యోతి): జాతీయ స్థాయిలో నిర్వహించిన ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలింపియాడ్ (ఐ.ఎన్.టి.ఎస్.ఓ) పరీక్షలో హుజురాబాద్ పట్టణంలోని శ్రీ చైతన్య కరికులం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కాకతీయ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ తెలిపారు. పాఠశాల విద్యార్థులు 315 మంది ఒలంపియాడ్ పరీక్షలు రాయగా 271 మంది విద్యార్థులు జాతీయ స్థాయిలో బహుమతులు పొందారు. జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో పచ్చిమట్ల అనన్య, రెండవ స్థానంలో గూడూరి ఆశిష్ రెడ్డి, మూడవ స్థానంలో పిపాస మండల్, ఐదో స్థానంలో బొక్కల నవనీత్ రెడ్డి లు నలుగురు విద్యార్థులు గోల్డ్ మెడల్స్, బహుమతులు, సర్టిఫికేట్లు సాధించారు. వీరితో పాటు 267 మంది విద్యార్థులు జాతీయస్థాయిలో కన్సోలేషన్ బహుమతులు, గోల్డ్ మెడల్స్, సర్టిఫికేట్లు సాధించారు. ఐ.ఎన్.టి.ఎస్.ఓ వారు పంపించిన బహుమతులను సోమవారం ప్రిన్సిపాల్ మాట్ల సందీప్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వారి తల్లిదండ్రుల సమక్షంలో అందజేశారు. ఈ ఒలింపియాడ్ పరీక్షలో సత్తా చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, యాజమాన్యం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య, ఏజీఎం ముద్రకోల రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, డీన్ మంద శ్రీనివాస్, ప్రైమరీ ఇంచార్జీ తిరుమల, ఒలింపియాడ్స్ ఇంచార్జులు రజనీకాంత్, చామంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మై వేములవాడ ట్రస్ట్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

వేములవాడ, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): వేములవాడ పట్టణంలోని ప్రధాన బస్టాండ్ వద్ద శ్రీరామ వాటర్ ప్లాంట్ నిర్వాహకులు కత్రోజ్ అశోక్ అందించిన సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం డిపో మేనేజర్ చేరాల మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మురళీకృష్ణ మాట్లాడుతూ మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు సేవలు అభినందనీయమని, అంగవైకల్యం గలవారికి బాస్ పాసులు ఇప్పించడం, బస్ స్టేషన్ నందు బేబీ ఫీఫింగ్ సెంటర్ ఏర్పాటుతో పాటు గత 3 సంవత్సరాల నుండి ప్రయాణీకులకు, భక్తులకు బస్టాండ్ నందు చలివేంద్రం ఏర్పాటు చేసి ఎంతోమంది దాహార్తి తీరుస్తున్న ట్రస్టు సేవలు అభినందనీయమని అన్నారు. ట్రస్టు సభ్యులు గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ గత 3 సంవత్సరాల నుండి ఎండాకాలంలో బస్ స్టేషన్ బయట చలివేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రయాణీకులకు, భక్తులకు మినరల్ వాటర్ అందించడానికి చలివేంద్రం ఏర్పాటు చేయడానికి స్థలం కేటాయించిన డిపో మేనేజర్ మురళీకృష్ణకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ళ రవికుమార్, పాత సంతోష్, ప్రతాప నటరాజు, అసిస్టెంట్ మేనేజర్ బి వర్జిలాల్, పీఆర్వో శ్రీనివాస్ యాదవ్, అంజి, శ్రీనివాస్, సూపరింటెండెంట్ సత్యనారాయణ, అకౌంటెంట్ శిరీష, ఆర్ఎల్ రాజం తదితరులు పాల్గొన్నారు.




## ఇంటి పక్కన పార్క్ చేసిన ట్రాలీ అపహరణ







మల్యాల, ఏప్రిల్ 8 (ప్రజాజ్యోతి) : మల్యాల మండలం రాజారం గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ట్రాక్టర్ టీఎస్ 21 టి 8238 (జాన్డీర్ కంపెనీ ఆకుపచ్చ రంగు) మరియు ట్రాలీ నెంబరు టీఎస్ 02 యువి 9654 7వ తేదీ ఆదివారం రోజున సాయంత్రం 6 గంటలకు తన ఇంటి పక్కన పార్క్ చేసి తెల్లవారి 8 వ తేదీ సోమవారం ఉదయం 7 గంటలకు లేచి చూసేసరికి ట్రాక్టర్ కనబడలేదని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారని ట్రాక్టర్ యజమాని చంద్రశేఖర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు.ట్రాక్టర్ కు సంబంధించి ఎలాంటి సమాచారం తెలిసిన ఎస్సై 8712656830,సీఐ 8712656818 నంబర్లకు ఫోన్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మత్స్యకారుడు మృతి



గంభీరావుపేట ఏప్రిల్ 8 (ప్రజా జ్యోతి): గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు కాలనీ గ్రామ శివారులో 5వ తారీఖున ఎల్లారెడ్డిపేట మండల కిందానికి చెందిన పెంటం అనిల్ కుమార్ (48) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై చేపల వేటకు వెళ్లి తిరిగి వెళ్తుండగా వాహనం అదుపతప్పి గాయాల పాలయ్యాడు. స్థానికుల సహాయంతో అంబులెన్స్ లో ఎల్లారెడ్డిపేట లోనీ ఓ హాస్పిటల్ కు తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ వెళ్ళాలని సూచించగా అక్కడికి తీసుకెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ లోని ఉస్మానియా హాస్పిటల్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు తెలిపిన కుటుంబ సభ్యులు

## శివాలయంలో పంచామృతాలు ఘనంగా ఏకాదశ రుద్రాభిషేకాలు

మెట్ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి) : మెట్ పల్లి పటణం లోని ఓంకారేశ్వర స్వామి ఆలయంలో లో సోమవారం సోమవతి అమావాస్య సందర్భంగా శ్రీ గురుదత్త బ్రాహ్మణ సేవా సంఘంఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం శ్రీ ఓంకారేశ్వర స్వామికి అభిషేకాలు, చెరుకు రసం ,మామిడి పండ్ల రసము,పలాభిషేకము, పంచామృతాలు ఏకాదశ రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో అధ్యక్షులు బ్రహ్మశ్రీ నారంభట్ల హరిప్రసాద్ శర్మ, ఉపాధ్యక్షులు దోమకొండ సత్య కృష్ణ ప్రసాద్ శర్మ, కార్యదర్శి మేడిపల్లి కృష్ణ శాస్త్రి, కోశాధికారి మునుగోటి రవికుమార్ శర్మ ,సంఘ సభ్యులు అరుణ్ శర్మ ,మహేష్ శర్మ, మోహిత భరద్వాజ శర్మ, శరత్ చంద్ర శర్మ , రాఖేశ్ శర్మ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.





### అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు గా
## బట్టు పద్మ, ఏంద్ర ప్రమోద లు ఎన్నిక

ఇల్లంతకుంట ఏప్రిల్ 8 ( ప్రజా జ్యోతి): మండలం లోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ గా బట్టు పద్మ శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల చైర్మన్ గా ఏంద్ర ప్రమోద నారాయణలు ఎన్నికైనట్లు ప్రధానోపాధ్యాయులు పావని, రాజశేఖర్ రెడ్డి లు సోమవారం ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఆవరణలో ఎన్నికలు నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోని ఆరవ తరగతి నుండీ పదవ తరగతి చదువుతున్న విద్యార్థుల తల్లీదండ్రుల నుండీ ప్రతి తరగతి నుండీ ముగ్గురు సభ్యుల చొప్పున పదిహేను మంది సభ్యులను ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులతో పాటు, మాజీ ఎస్ ఎం సి చైర్మన్ ఎస్ పి శ్రీనివాస్ గౌడ్, వి ఓ అధ్యక్షులు ఏంద్ర ప్రమోద నారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రజల్లో ఆత్మవిశ్వాసం కోసమే ఫ్లాగ్ మార్చ్



కొడిమ్యాల,ఏప్రిల్ 08,(ప్రజాజ్యోతి):శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా పోలీసులు,కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు డిఎస్పీ రఘుచందర్ తెలిపారు.జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు సోమవారం కొడిమ్యాల మండల కేంద్రంలో పోలీసులు,కేంద్ర బలగాలతో కొడిమ్యాల బస్టాండ్ నుండి మున్నూరు కాపు సంఘం వరకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు ప్రశాంత,స్వేచ్ఛయుత వాతావరణంలో నిర్వహించేందుకు,ప్రజల్లో ఆత్మవిశ్వాసం నింపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రజలు ఎటువంటి భయభ్రాంతులకు లోను కాకుండా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.అదనపు ఎస్పీ భీమ్ రావు(ఏఆర్),సిఐఎస్ఎఫ్ అధికారులు యోగేందర్ సింగ్,సోను లలాని,సీఐ నీలం రవి,స్థానిక ఎస్సై సందీప్,వివిధ మండలాల ఎస్సైలు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటుతో నేరాలు నియంత్రించవచ్చు

**రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్**

వేములవాడ, ఏప్రిల్ 8, (ప్రజాజ్యోతి): వేములవాడ రూరల్ మండలం తూర్కాషినగర్ గ్రామంలో నాలుగు సీసీ కెమెరాలను వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, సీసీ కెమెరాల వల్ల దొంగతనాలు జరగకుండా ఉంటాయి అని, కెమెరాలు ఏర్పాటు వల్ల నేర నియంత్రణ జరుగుతుందన్నారు. నేర విచారణలో సీసీ కెమెరాలు ప్రముఖ పాత్ర వహిస్తాయి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మారుతీ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

